RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | ఎడిటర్ : చెరుకు ఉపేందర్ | గురువారం | 21 -12 - 2023 | సంపుటి: 1 | సంచిక : 216 | పేజీలు : 4 | వెల : 5/-

## 28లోపు రీఎంక్వైరీ పూర్తి చేయాలి



- డబుల్ బెడ్రూంలపై కలెక్టర్ భవేష్ మిశ్రా
- రీఎంక్వైరీ అధికారులు నియామకం
- లబ్దిదారులపై అభ్యంతరాలు రాతపూర్వకంగా అందించాలి
- ఇళ్ల పంపిణీపై రివ్యూ

4లో

## ఆటకు అందలం!



- క్రికెటర్ షమీకి అర్జున
- ప్రకటించిన ప్రభుత్వం
- ఇద్దరికి ఖేల్‌రత్న పురస్కారం
- 26 మందికి అర్జున అవార్డులు
- ఐదుగురికి ద్రోణాచార్య సత్కారం

న్యూఢిల్లీ, ప్రభాతసూర్యుడు :

కేంద్ర ప్రభుత్వం 2023 ఏడాదికిగానూ జాతీయ క్రీడా అవార్డులను ప్రకటించింది. యు-ంవజన వ్యవహారాలు ఽ క్రీడల మంత్రిత్వ శాఖ బుధవారం ఖేల్ రత్న, ద్రోణాచర్య, అర్జున అవార్డు లను ప్రకటించింది. బ్యాడ్మింటన్ ఆటగాళ్లు చిరాగ్ శెట్టి , రాంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్‌లకు మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డు ను ప్రకటించారు. క్రీడల్లో ఈ ఏడాది అత్యుత్తమ ప్రదర్శన చేసిన మరో 26 మందిని అర్జున అవార్డు వరించింది. టీమిండియా పేసర్ మహ్మద్ షమీకి కేంద్రం అర్జున అవార్డు ప్రకటించింది. అయిదుగురు కోచ్ లకు ద్రోణాచార్య అవార్డుకు ఎంపిక చేశారు. అత్యుత్తమ కోచ్ లు లలిత్ కుమార్ (రెజ్లింగ్), రమేష్ (చెస్), మహావీర్ ప్రసాద్ సైనీ (పారా అథ్లెటిక్స్), శివేంద్ర సింగ్ (హాకీ), గణేష్ ప్రభాకర్ దేవ్రు-ఖ్కర్ (మల్లఖాంబ్)లను ద్రోణాచార్య వరించింది. కేంద్ర జాతీయ క్రీడా అవార్డులను జనవరి 9, 2024న రాష్ట్రపతి భవన్‌లో ప్రత్యేకంగాశివేంద్ర సింగ్ (హాకీ), గణేష్ ప్రభాకర్ దేవ్రుఖ్కర్ (మల్లఖాంబ్) లను ద్రోణాచార్య వరించింది. కేంద్ర జాతీయ క్రీడా అవార్డులను జనవరి 9, 2024న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విజేతలకు అందజేయనున్నారు.

మిగతా 3వ పేజీలో...

# రూ.6,71,757 కోట్లు

### గడిచిన పదేళ్లలో తెలంగాణ అప్పులు

### శ్వేతపత్రం విడుదల చేసిన ప్రభుత్వం



- రాష్ట్రం దివాలా స్థితిలో ఉందన్న అధికార పక్షం
- అప్పు 6,71,757 కోట్లుగా వెల్లడించిన సర్కార్
- సగటున 24.5 శాతం అప్పు పెరిగిందని స్పష్టం
- రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదిరెట్లు పెరుగుదల
- కాళేశ్వరం కోసమే రూ.80 వేల కోట్లు వ్యయం
- రాష్ట ఆర్థిక పరిస్థితిపై అసెంబ్లీలో శ్వేతపత్రం విడుదల
- ఇవి కక్ష సాధింపు లెక్కలుగా హరీష్‌రావు అభివర్ణన
- విమర్శలు ప్రతివిమర్శలతో వేడెక్కిన శాసన'సభ'

హైదరాబాద్, ప్రభాత సూర్యుడు :

తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై శ్వేతపత్రం ప్రభుత్వం విడుదల చేసింది. ఇక 42 పేజీలతో కూడిన శ్వేతపత్రం విడుదల చేసింది. 2014-23 మధ్య బడ్జెట్ కేటాయింపుల్లో వాస్తవ వ్యయం 82.3 శాతమే ఉందన్నారు. తెలంగాణలో మొత్తం అప్పులు రూ.6,71,757 కోట్లు ఉండగా.. తెలంగాణ ఏర్పడిన నాటికి రుణం రూ.72,658 కోట్లు. పదేళ్లలో సగటున 24.5 శాతం రాష్ట్ర అప్పులు పెరిగిందని.. కాగ్ రిపోర్ట్‌లోని అంశాలను నివేదికలో వెల్లడించిన ట్లు ప్రభుత్వం పేర్కొంది.మొత్తం బడ్జెట్ వ్యయం లో ఆరోగ్యంపై ఖర్చు 5 శాతం మాత్రమే.. బడ్జెట్‌కు వాస్తవ వ్యయానికి 20 శాతం అంత రం ఉందని.. పదేళ్లలో చేసిన ఖర్చుకు అనుగుణంగా ఆస్తుల సృష్టి జరగలేదన్న ప్రభుత్వం వెల్లడించింది. ప్రభుత్వ కార్పొరేషన్లలో తీసుకున్న అప్పులు రూ.59 వేల 414 కోట్లుగా 42 పేజీలతో కూడిన శ్వేతపత్రం ద్వారా వెల్లడిం చింది. మరి దీనిపై ప్రతిపక్ష నేతలు ఏం సమా ధానం ఇవ్వనున్నారు తెలియాల్సి ఉంది. శాసన సభలో మళ్లీ వాడి వేడి చర్చలు జరగనున్నట్లు తెలుస్తోంది. అప్పుల ఊబిలో తెలంగా ఉందని అధికారపక నేతలు విపకాలపై విరుచుకుపడు తున్నాయి. అప్పులే కాదు ఆస్తులు కూడా పెరగా యని బీఆర్ఎస్ చెబుతుంది. అయితే దీనిపై 42 పేజీలతో కూడిన శ్వేతపత్రం విడుదల చేయ డంతో.. శాసనసభలో ఆర్థిక స్థితిగతులపై హాట్ హాట్ గా చర్చ జరగనుంది. ఆర్థిక పరిస్థితిపై 42 పేటీలు ఇచ్చిన నిమిషంలోనే మాట్లాడమం టే ఎలా? అంటూ విపకాలు ప్రశ్నించాయి. కనీసం అరగంట పాటు సమయం ఇవ్వాలని అందులో ఏముందో తెలుసుకుని ప్రశ్నిస్తే బాగుంటుందని అన్నారు. కాగా.. అసెంబ్లీ సమావేశాలు నాలుగో రోజు ప్రారంభం కాగానే అరగంటపాటు వాయిదా పడింది.

**అంతా తప్పుల తడక**

శ్వేత పత్రం కక్ష సాధింపు లెక్క.. వాళ్లకు కన్వినెంట్ గా తయారు చేసుకున్నారని మాజీ మంత్రి బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. అరగంట అనంతరం అసెంబ్లీ సమావేశం మొదలైంది. దీంతో ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ.. రాజకీయ ప్రత్యర్థుల మీద దాడి చేస్తున్నారని మండిపడ్డారు. కక్ష సాధింపు లెక్క ఉంది ఈ శ్వేత పత్రం అన్నారు. రాష్ట్ర సర్కార్.. శ్వేత పత్రం చూస్తుంటే.. వాస్తవాల వక్రీకరణల ఉందన్నారు. తప్పుల తడకగా రాష్ట్ర ప్రభుత్వం వైట్ పేపర్ ఉందని మండిపడ్డారు. గత ప్రభుత్వాన్ని బధనాం చేసే ఆలోచనే కనపడుతుందని అన్నారు. ఆర్థిక స్థితిపై వైట్ పేపర్ ను రాష్ట్ర ప్రభుత్వ అధికారులు తయారు చేయలేదన్నారు. తెలంగాణ గత తొమ్మిదేళ్ళలలో చాలా రంగాల్లో తెలంగాణ మెరుగ్గా ఉంద న్నారు. కానీ వైట్ పేపర్ లో ప్రభుత్వం తనకి అనుకూలంగా లెక్కలు ఉన్నాయని తెలిపారు. తెలంగాణ కంటే ఎక్కువ

మిగతా 2వ పేజీలో...

### తెలంగాణ భవిష్యత్ ప్రమాదకరంలో ఉంది



రాష్ట్రం అప్పులకుప్ప అంటూ ప్రభుత్వం చేస్తున్న ప్రచారంతో తెలంగాణ భవిష్యత్‌ను ప్రమాదకరంలో పడేస్తోందని ఆరోపించారు ఎమ్మెల్యే హరీష్‌రావు. ప్రభుత్వం విడుదల చేసిన శ్వేత పత్రంపై అసెంబ్లీలో స్వల్పకాలిక చర్చలో పాల్గొన్న ఆయన కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ హడావుడి చూస్తుంటే ఎన్నికల టైంలో ఇచ్చిన హామీలను

మిగతా 2వ పేజీలో...

### 80 వేల కోట్లతో కాళేశ్వరం కట్టారా..



కాళేశ్వరం ప్రాజెక్టు ను 80వేల కోట్లతో కట్టామనడం అబద్ధమన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. తొమ్మిది న్నర సంవత్సరాలుగా కేసీఆర్ కుటుంబ సభ్యులు తప్పా, ఎవరు సాగునీటి పారుదల శాఖకు మంత్రులుగా పని చేయలేదన్నారు. కాళేశ్వరం కార్పొరేషన్ రుణమే 97,448 కోట్లు మంజూరైందన్నారు. ప్రభుత్వం పెట్టిన ఖర్చు, తెచ్చిన రుణాలు కలిపితే

మిగతా 2వ పేజీలో...

## మారిన పెద్ద డాక్టర్

- డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్‌గా రవీంద్రనాయక్
- డీహెచ్ శ్రీనివాసరావుకు సర్కారు ఉద్వాసన
- డీఎంఈగా త్రివేణిని నియమించిన ప్రభుత్వం



హైదరాబాద్, ప్రభాత సూర్యుడు :

డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్‌గా డాక్టర్ శ్రీనివాసరావు రిలీవ్ అయ్యారు. ఆయన స్థానంలో తెలంగాణ ప్రభుత్వం డాక్టర్ రవీంద్ర నాయక్ ను నియమిస్తూ ఉత్తర్వు లు జారీ చేసింది. ఈ క్రమంలో.. శ్రీనివాసరావు కార్యాలయం నుండి వెళ్తుండగా కొందరు డాక్టర్లు కన్నీటి పర్యంతం అయ్యారు. ఆయనను హత్తుకుని డైరెక్టర్ కార్యాలయంలో పని చేసిన ఉద్యోగులు, సిబ్బంది ఏడ్చారు. కోవిడ్ కట్టడిలో

మిగతా 3వ పేజీలో...

## డ్రగ్స్ కస్టమర్లకు డీజీపీ వార్నింగ్

- కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి
- మత్తు పదార్థాల నిర్మూలనకు
- కలిసి పోరాడుదామని పిలుపు

హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :

మత్తు పదార్థాలు సరఫరా చేసే ముఠాలు, వాటిని వినియోగించే కస్టమర్లకు తెలంగాణ కొత్త డీజీపీ రవిగుప్తా వార్నింగ్ ఇచ్చారు. రాష్ట్రంలో ఎవరైనా డ్రగ్స్ సరఫరా చేసినా, వాటిని ఉపయోగించినా పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. డ్రగ్స్ నిర్మూలనలో రాష్ట్ర ప్రజలంతా కలిసి పోరాడుదామన్న ఆయన, ప్రభుత్వం రాష్ట్రాన్ని డ్రగ్స్ రహితంగా మార్చేందుకు కృషి చేస్తోందన్నారు. డ్రగ్స్నిర్మూలనలో పోలీసులకు ప్రజలంతా సహకారం అందించాలని కోరారు. 1990 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి రవిగుప్తా... డిసెంబర్ 2022లో అవినీతి నిరోధక బ్యూరో డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలునిర్వర్తించారు. ఆ తర్వాత విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ లో డైరెక్టర్ జనరల్ గానూ పని చేశారు. హైదరాబాద్ లో పాశ్చాత్య సంస్కృతి పెరుగుతుండటంతో డ్రగ్స్ కల్చర్ కూడా చాపకింద నీరులా విస్తరిస్తోంది. విదేశాల నుంచి దిగుమతి చేసుకునే మాదక ద్రవ్యాలతోపాటు, స్థానికంగా లభించే గంజాయి వంటివాటి వినియోగం కూడా పెరుగుతోంది. ఆన్ లైన్ లో కూడా గుట్టుచప్పుడు కాకుండా ఈవ్యాపారాన్ని నడుపుతున్నారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ సిటీ కావడం, తెలుగు సినీ ఇండస్ట్రీకి ఇదే హబ్ కావడం, జాతీయ, అంతర్జాతీయ రవాణా సౌకర్యాలు ఉ ండటంతో డ్రగ్స్



మిగతా 2వ పేజీలో...



## మగ్గం చూసి ముగ్ధురాలైన ముర్ము!

- పోచంపల్లిని సందర్శించిన రాష్ట్రపతి
- చేనేత వస్త్రాల పరిశీలన
- చీరల నేసే విధానంపై సంతోషం
- చేనేత రంగాన్ని పోత్సహించాలని పిలుపు
- తనవంతు సహకారం అందిస్తానని హామీ

3లో

## పెద్దలకు మాత్రమే !

- శాసనమండలి ప్రవేశానికి ఛాన్స్
- ఆరు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ
- అభ్యర్థుల ఎంపికలో టీపీసీసీ
- అధిష్టానంతో సీఎం రేవంత్ చర్చలు

హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :

తెలంగాణలో ఎమ్మెల్సీ పదవుల భర్తీపై కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేస్తోంది. గత ఎన్నికల్లో టికెట్ దక్కని వారు, ఓటమి పాలైన ముఖ్య నేతలు ఈ టికెట్ రేసులో ఉన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో పెద్దగా ప్రభావం చూపలేక పోయింది. మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్ ఎంపీ సెగ్మెంట్‌లో అసలు ఖాతా తెరవలేదు కాంగ్రెస్. దీంతో




ఎంపీ ఎన్నికల నాటికి అక్కడి నేతలకు ఎమ్మెల్సీ పదవులను ఇచ్చి ఆ ప్రాంత కార్యకర్తల్లో జోష్ నింపాలని పార్టీ భావిస్తోంది. గ్రేటర్‌లో ఒక

మిగతా 2వ పేజీలో...

ప్రభాత సూర్యుడు

గురువారం, 21 డిసెంబర్ 2023

# హాట్‌హాట్‌గా అసెంబ్లీ



హైదరాబాద్, ప్రభాతసూర్యుడు : బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ పోటా పోటీ మాటలతో శాసనసభ హీటెక్కింది. మాజీ మంత్రి బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు పై అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ ఫైర్ అయ్యారు. నీటి తీరువా వసూలు చేసింది కాంగ్రెస్.. తీరువా ఎత్తేసిన చరిత్ర మాదని హరీష్ రావు తెలప దంతో.. కొండాసురేఖ ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషన్ల కోసం కొత్త బిల్డింగ్స్ కట్టారని మండిపడ్డారు. డబుల్ బెడ్రూం ఇళ్లు నిరుపేదలెవరికీ ఇవ్వలేదని ఫైర్ అయ్యారు. డబుల్ బెడ్రూం ఇళ్లు వాళ్ల కార్యకర్తలకు మాత్రమే ఇచ్చారని అన్నారు. కృష్ణా జలాలను పక్క రాష్ట్రాలకు అమ్ముకున్నారని తెలిపారు. జగన్, కేసీఆర్ బయట తిట్టుకుంటారు, లోపల మాట్లాడుకుంటారని మండిపడ్డారు.కేంద్రాన్ని దూరం పెట్టింది బీఆర్ఎస్ పార్టీనే అన్నారు. కేంద్రంతో వైరం పెట్టుకుని నిధులు తెచ్చుకోలేని పరిస్థితి తెచ్చుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పులు తెచ్చి భవనాలు కట్టారు అంటున్నారు.. వరంగల్ జైల్ కూలగొట్టి ఏం చేశారు? అని ప్రశ్నించారు. పాత సెక్రటేరియట్ కులగొట్టాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. కార్పొరేషన్ ద్వారా తీసుకున్న అప్పుల బాధ్యత రాష్ట్ర ప్రభుత్వందే అని ఎమ్మెల్యే హరీష్ రావుకు.. ఎక్సైజ్ పర్యాటకశాఖా మంత్రి జూపల్లి కృష్ణారావు క్లారిటీ ఇచ్చారు. హరీష్ రావు సభను తప్పు దారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. మేధా శక్తిని ఉపయోగించి మాట్లాడిన వాస్తవాలు వాస్తవాలే అన్నారు. కార్పోరేషన్ ద్వారా అప్పులు తెచ్చాం అంటున్నారని అన్నారు. మిషన్ భగీరథ నీళ్లు ఇస్తున్నప్పుడు.. ప్రజల నుండి డబ్బులు వసూలు చేయడం లేదా..? అని ప్రశ్నించారు. సభను తప్పు దోవ పట్టిస్తున్నారని హరీష్ రావ్ అన్నారు.మరోవైపు బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ.. ప్రాజెక్టులు ప్రగతి భవన్ పై దుష్ప్రచారం చేశారని అన్నారు. ప్రగతిభవన్ లో 150 గజాలు ఉన్నాయి అని?బుల్లెట్ ప్రూఫ్ గదులు ఉన్నాయి అని కాంగ్రెస్ అందన్నారు. భట్టి విక్రమార్క ప్రగతి భవన్ లో ఉంటున్నారని అన్నారు. భట్టి విక్రమార్క చెప్పాలి? ప్రగతి భవన్ లో ఏమి ఉన్నాయో ? ఎన్ని గదులు ఉన్నాయో? అన్నారు. ప్రాజెక్ట్ ల పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలి అని డిమాండ్ చేస్తున్న అని తెలిపారు. మేము రెడీగా ఉన్నాము? ఎటువంటి విచారణకు అయిన సిద్ధం అన్నారు. ప్రాజెక్ట్ లపై కాంగ్రెస్ పార్టీ చేసిన తప్పుడు ప్రచారాన్ని దురదృష్టవశాత్తు ప్రజలు నమ్మారని తెలిపారు.

# కరోనా టెన్షన్



హైదరాబాద్, ప్రభాతసూర్యుడు : కొవిడ్ కొత్త వేరియంట్‌పై ఆందోళన పెరుగుతున్న క్రమంలోనే మరో షాకింగ్ విషయం వెలుగులోకి వచ్చింది. దేశవ్యాప్తంగా 21 ఏఔ.1 వేరియంట్ కేసులు నమోదయ్యాయని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. గోవాలో 19 మహారాష్ట్ర, కేరళలో ఒక్కో కేసు నమోదైంది. ఈ వేరియంట్ చాలా వేగంగా వ్యాప్తి చెందుతోందనడానికి ఇదే ఉదాహరణ. అప్పుడే 21 కేసులు నమోదయ్యాయి. కొద్ది వారాలుగా ఈ వైరస్ టెన్షన్ పెడుతూనే ఉంది. కేంద్ర ఆరోగ్య శాఖమంత్రి మన్‌సుఖ్ మాండవియ కొవిడ్ కేసులపై రివ్యూ మీటింగ్ నిర్వహించారు. అన్నింటికీ సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. కొవిడ్ కొత్త స్ట్రెయిన్‌లపై నిఘా ఉంచాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. కరోనా కట్టడి విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం ఉండాలని సూచించారు. కొవిడ్ పని అప్పుడే అయిపోలేదని, రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పుడూ అప్రమత్తంగానే ఉండాలని స్పష్టం చేశారు. కొవిడ్ లక్షణాలపైనా నిఘా పెట్టాలని, శీతాకాలం కావడం వల్ల కేసులు పెరిగే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. అయితే...ప్రపంచవ్యాప్తంగా కొవిడ్ కేసుల సంఖ్యని బట్టి చూస్తే భారత్‌లో పరిస్థితులు అంత ఆందోళనకరంగా ఏమీ లేవని ఆరోగ్య శాఖ అధికారులు చెబుతున్నారు. కానీ.. రెండు వారాల్లోనే ఉన్నట్టుండి కేసులు పెరగడంపై తాము దృష్టి పెట్టినట్టు వివరించారు. ఇప్పటి వరకూ కొత్త వేరియంట్ సోకిన వాళ్లలో 92.8% మంది హోం ఐసోలేషన్ లో ఉన్నారు. వాళ్లలో స్వల్ప లక్షణాలు మాత్రమే కనిపిస్తున్నాయి. హాస్పిటల్స్‌లో చేరే వారి సంఖ్య తక్కువగానే ఉంది. అప్పటికే వేరే ఏదో జబ్బుతో బాధపడుతున్న వాళ్లకు కరోనా సోకినప్పుడు మాత్రమే ఆసుపత్రిలో చేరాల్సి వచ్చేంత ప్రమాదకరంగా మారుతోంది. మహారాష్ట్ర, ఝూర్కంఢ్, కేరళ, కర్ణాటకలో డెయిలీ పాజిటివిటీ రేటు పెరుగుతోంది.

## ఆస్పత్రులు సిద్ధం చేసుకోండి

కోవిడ్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో దేశవ్యాప్తంగా అన్ని హాస్పిటల్స్ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవియా. ఈ కేసులపై నిఘా పెంచాలని,ప్రజలు జాగ్రత్తలు పాటించేలా చొరవ తీసుకోవాలని సూచించారు. ఉన్నతస్థాయి సమావేశంలో అధికారులకు ఈ సూచనలు చేశారు మంత్రి. అందరూ కలిసికట్టుగా పని చేస్తేనే వైరస్ వ్యాప్తిని అడ్డుకోవచ్చని వెల్లడించారు. అన్ని హాస్పిటల్స్‌లోనూ మాక్ డ్రిల్స్ నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అన్నారు. "ఇది కలిసి కట్టుగా పని చేయాల్సిన సమయం. ఒకరితో ఒకరు కమ్యూనికేట్ అవుతూ ఉండాలి. అందరూ అప్రమత్తంగా ఉండాలి. అలా భయపడాల్సిన పని లేదు. హాస్పిటల్స్‌లో మాక్ డ్రిల్స్ నిర్వహించాలి. ఎలాంటి ఉపద్రవాన్ని అయినా ఎదుర్కొనేందుకు సిద్ధమవ్వాలి. మూడు నెలలకోసారి ఆసుపత్రి యాజమాన్యాలు వసతులను సమీక్షించుకోవాలి. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రాలకు అన్ని విధాలుగా సాయం అందుతుంది. ఆరోగ్యం విషయంలో రాజకీయాలకు తావులేదు" శీతాకాలం కావడం వల్ల వైరస్ వ్యాప్తి తీవ్రంగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు వైద్యులు. అందుకే...అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సూచనలు చేశారు మాండవియ. శీతాకాలం, పండుగలను దృష్టిలో పెట్టుకుని జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. కేరళలో కరోనా వైరస్ సబ్ వేరియంట్ జేఎన్1 కేసులు నమోదవుతున్నాయి. మరోవైపు భారత్ సహా 38 దేశాల్లోనూ జేఎన్1 వేరియంట్ కేసులు నమోదైనట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. అవసరం ఉన్న చోట వీలైనన్ని ఆర్‌టీపీసీఆర్ టెస్టులు చేయాలని కేంద్రం రాష్ట్రాలకు సూచించింది. ఇంకా అనుమానం ఉన్న పేషెంట్ల నుంచి శాంపిల్స్ సేకరించి వేరియంట్ ను తెలుసుకునేందుకు జీనోమ్ సిక్వెన్స్ టెస్టులు నిర్వహించాలని చెప్పింది. త్వరలో పండుగ సీజన్ ఉండటంతో ఇప్పటికే నియంత్రణ చర్యలు చేపట్టాలని, లేకపోతే రాబోయే రోజుల్లో కరోనా కేసులు మరింతగా పెరిగే ఛాన్స్ ఉందని అలర్ట్ చేసింది. వయసు పైబడిన వారిని, చిన్నారులను, రోగ నిరోధక శక్తి తక్కువగా ఉండే వారి పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని కేంద్ర ఆరోగ్యశాఖ తాజా సూచనలో పేర్కొంది.



## బిగ్‌బాస్-7 విన్నర్ అండర్‌గ్రౌండ్

### అజ్ఞాతంలోకి పల్లవి ప్రశాంత్

**సిద్దిపేట, ప్రభాత సూర్యుడు :** బిగ్ బాస్ -7 సీజన్ విన్నర్ పల్లవి ప్రశాంత్ అజ్ఞాతంలోకి వెళ్లాడు. మంగళవారం సాయంత్రం నుంచి అందుబాటులో లేకుడా పోయాడు. ప్రశాంత్ ఫోన్ స్విచ్ఛాఫ్ వస్తోంది. బిగ్ బాస్ టైటిల్ గెలిచిన సందర్భంగా ర్యాలీలో జరిగిన గొడవలో ప్రశాంత్‌పై పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. మంగళవారమే పల్లవి ప్రశాంత్ స్నేహితులు ఇద్దరిపై కేసు నమోదు చేసారు. పోలీసుల వేధింపుల వల్లే తమ కుమారుడు అజ్ఞాతంలోకి వెళ్ళాడని ప్రశాంత్ తల్లిదండ్రులు అంటున్నారు.

**కేసుకు ప్రశాంత్‌కు సంబంధం లేదు**

బిగ్‌బాస్ విజేత పల్లవి ప్రశాంత్‌పై నమోదైన కేసుల విషయంలో గజ్వేల్ పట్టణంలో పల్లవి ప్రశాంత్ తరపు న్యాయవాది కే.రాజేష్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. పల్లవి ప్రశాంత్ పై నమోదైన కేసులో అతనికి సంబంధం లేదు. పల్లవి ప్రశాంత్‌పై నమోదైన కేసుల వివరాలను పోలీసులు ఆన్లైన్‌లో నమోదు చేయాలి. పోలీస్ యాక్ట్ ఉందని ప్రశాంత్‌కు తెలియదు. సుమారు వంద రోజులుగా బిగ్‌బాస్ హౌస్‌లో ఉన్నందున బయట ప్రపంచం ప్రశాంత్‌కు తెలియదు. పోలీస్ అధికారులు పల్లవి ప్రశాంత్ కేసు వివరాలను ఆన్లైన్‌లో నమోదు చేస్తే మేము న్యాయపరంగా ముందుకు వెళ్తామని అన్నారు.

# 80 వేల కోట్లతో కాళేశ్వరం కట్టారా..

మొదటిపేజీ తరువాయి..

అసలు లెక్క తేలుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ప్రభుత్వం అడ్డగోలుగా అప్పులు తెచ్చింది కాకుండా...ప్రభుత్వాన్ని దబాయిస్తున్నారని అన్నారు.అవాస్తవాలతో హరీశ్ రావు సభను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. సభను తప్పు దోవ పట్టించే విధంగా సభ్యులు ఎవరైనా మాట్లాడినా, సమాచారం ప్రవేశపెట్టిన ఎలాంటి చర్యలు తీసుకోవాలో శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు పరిశీలించాలని కోరారు. కాళేశ్వరం నీటితో వ్యాపారం చేస్తామని చెప్పి అప్పులు తెచ్చారని మండిపడ్డారు. కాళేశ్వరం నీటితోనే ఏటా 5వేల కోట్లు సంపాదిస్తామని చెప్పారని సభకు తెలిపారు. గత ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఆర్థిక సంస్థలను తప్పుదోవ పట్టించి, అత్యధిక వడ్డీతో రుణాలు తీసుకొచ్చిందన్నారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని కాగ్ నివేదిక ఇచ్చిందని గుర్తు చేశారు. ప్రభుత్వం విధానాన్ని మార్చుకోవాలంటూ కాగ్ మొటికాయలు వేసిందన్నారు. మిషన్ భగీరథతో 5,700 కోట్లు సంపాదిస్తామని, బ్యాంకులకు తప్పుడు నివేదికలు ఇచ్చి రుణాలు తెచ్చారని రేవంత్ రెడ్డి అన్నారు. కాళేశ్వరం, మిషన్ భగీరథతో 10వేల కోట్లు వసూలు చేస్తామని నివేదికలు ఇచ్చారని తెలిపారు. అంతకుముందు మాజీ మంత్రి హరీశ్ రావు ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. సొంత ఆదాయ వనరులతో రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిపామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క శ్వేత పత్రాన్ని విడుదల చేశారు. 42 పేజీల శ్వేత పత్రాన్ని సభ్యులకు అందించారు. ప్రభుత్వ శ్వేతపత్రంపై హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. 42 పేజీల పుస్తకం ఇచ్చి వెం టనే మాట్లాడాలంటే ఎలా..? అని అభ్యంతరం వ్యక్తం చేశారు. నివేదికను చదివే సమయం కూడా తమకు ఇవ్వలేదని.. ముందు రోజే డాక్యుమెంట్ ఇచ్చి ఉంటే బాగుండేదన్నారు. ప్రభుత్వ సమాధానం సంతృప్తిగా లేకపోతే నిరసన చేపట్టే అవకాశం తమకు ఉందన్నారు. 15.6 శాతం వృద్ధి రేటుతో తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో నిలిపామన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రం...తప్పుల తడకగా ఉందని, అంకెల గారడీ తప్పా ఏమీ లేదన్నారు. రాష్ట్రం దివాళా తీసిందని అని ప్రచారం చేస్తే, పెట్టుబడులు వస్తాయా అని నిలదీశారు.



# పెద్దలకు మాత్రమే !

మొదటిపేజీ తరువాయి..

ఎమ్మెల్సీ ఇవ్వాలనే ఆలోచనతో కాంగ్రెస్ ఉంది. గ్రేటర్ కోటాలో మైనంపల్లికి ఎమ్మెల్సీ దక్కే అవకాశం ఉందని తెలుస్తోంది.దీంతో గత ఎన్నికల్లో ఎమ్మెల్యేలుగా ఓడి పోయిన వారు.. టికెట్ రాని వారు కూడా ఎమ్మెల్సీ ఛాన్స్ కోసం ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం గవర్నర్ కోటాలో రెండు ఎమ్మెల్సీ పదవులు ఖాళీగా ఉన్నాయి. వీటిని వెంటనే భర్తీ చేసే అవకాశం ఉంది. గత ఎన్నికల్లో ఎమ్మెల్సీగా ఉండి ఎమ్మెల్యేగా ఎన్నికైన నలుగురు రాజీనామా చేయడంతో ఆ స్థానాలు కూడా భర్తీ కానున్నాయి. దీంతో మొత్తం 6 ఖాళీలు ఉన్నాయిగవర్నర్ కోటా ఎమ్మెల్సీ పదవి కోసం అద్దంకి దయాకర్, కోదండరాం పోటీ పడుతున్నారు. మైనంపల్లి, షబ్బీర్ అలీ, బెల్లయ్యనాయక్ పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయి. ఎమ్మెల్సీ పదవి హామీతోనే కాంగ్రెస్‌కు కోదండరాం మద్దతు ఇచ్చారన్న ప్రచారం కూడా ఉంది. పార్టీ పెద్దల మాట విని ఎమ్మెల్యేగా పోటీ చేయని అద్దంకి పేరు కూడా ముందు వరుసలో ఉంది. సీఎం ఢిల్లీ టూర్ తర్వాత ఎమ్మెల్సీలుగా ఎవరికి ఛాన్స్ ఇస్తారనే అంశం ఫైనల్ కానుంది.

# డ్రగ్స్ కస్టమర్లకు డీజీపీ వార్నింగ్

మొదటిపేజీ తరువాయి..



సరఫరా ఈజీగాజరుగుతోంది. దేశంలోనే తెలంగాణలో డ్రగ్స్ వినియోగం ప్రమాదకర స్థాయిలో ఉన్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. నగరంలో జరిగే నేరాలకు డ్రగ్స్ వినియోగంతో ప్రత్యక్ష సంబంధాలున్నట్టు చాలా సార్లుబయటపడింది. పోలీసులు ఎంత నిఘా పెట్టినా రేవ్ పార్టీలను మాత్రం అడ్డుకోలేకపోతున్నారు. ఇకపై తెలంగాణలో మత్తుమందు అనే పేరే వినపడకూడదని అంటున్నారు సీఎం రేవంత్ రెడ్డి. యా-ఔెం:లోఖాళీల భర్తీకి కూడా సీఎం ఆమోదముద్ర వేశారు. మాదకద్రవ్యాల నేరగాళ్లు, అనుమానితులపై సాంకేతికంగా నిఘా పెట్టేందుకు అవసరమైన సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. మత్తుమందులనియంత్రణకు అనుసరించాల్సిన విధానం, కావాల్సిన సదుపాయాలపై వీలయినంత త్వరగా నివేదిక సమర్పించాలని ఆదేశించారు. కొత్త సంవత్సరాన్ని క్యాష్ చేసుకునేందుకు డ్రగ్ పెడ్లర్లు, డ్రగ్స్ ముఠాలుపని చేస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి భారీగా డ్రగ్స్ ను తెప్పించుకొని నిల్వ చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. మరోవైపు తెలంగాణ పోలీసులు కొత్త సంవత్సర వేడుకల నేపథ్యంలో అలర్ట్అయ్యారు. డ్రగ్స్ ముఠాలు హైదరాబాద్ వదిలిపోవాలని, లేదంటే కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ కొత్త పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. డ్రగ్స్ ముఠాలపై ఉక్కుపాదం మోపుతామన్న ఆయన, పార్టీల పేరుతో డ్రగ్స్ వాడొద్దని వార్నింగ్ ఇచ్చారు. కొన్ని పబ్‌లలో డ్రగ్స్ వాడుతున్నారని, అది వెంటనే ఆపేయకపోతే కఠిన చర్యలు ఉంటాయన్నారు.

# తెలంగాణ భవిష్యత్ ప్రమాదకరంలో ఉంది

మొదటిపేజీ తరువాయి..

ఎగవేసేందుకు దారులు వెతుక్కుంటున్నట్టుగా ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన శ్వేతపత్రంపై మాజీమంత్రి బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు మండిపడ్డారు. గురుశిష్యులు వండి వార్చినట్టు ఉందని ఎద్దేవా చేశారు. తయారు చేసిన వారిలో ఏపీ విశ్రాంత ఐఏఎస్ అధికారి ఉన్నారని తీవ్ర కామెంట్స్ చేశారు. అందులో పేర్కొన్న అంశాలు తప్పులని తేల్చేశారు. అప్పులను జీఎస్టీడీపీతో పోల్చేలేదని రెవెన్యూతో పోల్చడాన్ని హరీష్ తప్పుపట్టారు. తెలంగాణలో పెరిగిన అప్పులు వివరించిన ప్రభుత్వం పెరిగిన ఆస్తుల సంగతి మాత్రం పట్టించుకోలేదన్నారు. కరోనా సంవత్సరాన్ని ప్రామాణికంగా తీసుకోవడాన్ని హరీష్ తప్పుపట్టరు. గత ప్రభుత్వంపై బురద జల్లేందుకు చేస్తున్న ప్రయత్నమే తప్ప ఇంకొకటి కాదన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత ఆదాయంతోపాటు ఆస్తులు కూడా పెంచామని ఆ విషయాన్ని దాచి పెట్టారని ఆరోపించారు. తెలంగాణ సొంత ఆదాయం ఎలా పెరిగిందన్నది చూపలేదన్నారు. ఆరోగ్యంపై తక్కువగా ఖర్చు పెట్టామనేది తప్పుడు ప్రచారం అన్నారు. కరోనా వల్ల ఎక్కువ అప్పులు తీసుకునే వెసులుబాటు కేంద్రం కల్పించిందని తెలిపారు. కేంద్రం తీసుకున్న విధానాల వల్ల కరోనా నష్టాన్ని పూడ్చనందు వల్ల రాష్ట్రంపై భారం పడిందని వివరించారు. ఆర్థికంగా ఎన్ని సమస్యలు ఉన్నప్పటికీ ప్రజా సంక్షేమానికి లోటు లేకుండా చూశామని పేర్కొన్నారు. కేంద్రం నిధులు అన్ని రాష్ట్రాలతో సమానంగా రావాలంటూ బీఆరఎస్ ఎంపీలు కేంద్రంతో కొట్లాడారాని గుర్తు చేశారు హరీష్‌రావు. అదే సభలో ఉన్న కాంగ్రెస్ ఎంపీలు కేంద్రాన్ని ఒక్కసారైనా దీనిపై ప్రశ్నించారా అని నిలదీశారు. మొదటి నుంచి తెలంగాణకు కేంద్రం అన్యాయం చేస్తూ వచ్చిందని పన్నుల్లో వాటా సెస్‌లను రూపంలో ఎగ్గొట్టిందని తెలిపారు. ఏపీ చెల్లించాల్సిన విద్యుత్ బకాయిలు కేంద్రం వల్లే రాలేదన్నారు. లక్షల కోట్లు కేంద్రం రాకుండా పోయాయని ఇవి వచ్చి ఉంటే కచ్చితంగా రాష్ట్రం అప్పులు తగ్గేవని వివరించారు.

# రూ.6,71,757 కోట్లు

మొదటిపేజీ తరువాయి..

అప్పులు తీసుకున్న రాష్ట్రాలు ఉన్నాయన్నారు. హౌస్ కమిటీ వేయండని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో ఖర్చు పై చర్చ చేద్దామన్నారు. ఇవన్నీ సీఎం పాత గురువుకి చెందిన రిటైర్డు అధికారితో రాయించారన్నారు. మాజీ ఐఏఎస్ రిటైర్డ్ అధికారితో రాయించారని తెలిపారు.

అయితే ఐటీ, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ఇచ్చిన శ్వేత పత్రలెక్కల్లో తప్పు ఉంటే చెప్పండని కోరారు. కానీ.. ఎవరి పేరులో చెప్పి తప్పుదారి పట్టించొద్దని అన్నారు. రికార్డు నుండి తొలగించాలని కోరారు. దీంతో హరీష్ రావు మాట్లాడుతూ.. వాళ్లకు కన్వినెంట్ గా తయారు చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పులు కొలిచే విధానం ఫాలో కాకుండా వాళ్ళ ఇష్టం వచ్చినట్టు చేశారని అన్నారు. తెలంగాణ కంటే 22 రాష్ట్రాల్లో అప్పు ఎక్కువ తీసుకున్నాయన్నారు. రాజస్థాన్.. 5.37 లక్షల కోట్లు అప్పు చేసిందని అన్నారు. కర్ణాటక కూడా 5 లక్షల కోట్లు అప్పు చేసిందని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ఆస్తుల కల్పన చేశామన్నారు. ప్రజలను తప్పుదారి పట్టించేలా శ్వేత పత్రం ఉందన్నారు. బీఆర్ఎస్ హయాంలో వైద్య ఆరోగ్య రంగంలో అధ్భుత ప్రగతి సాధించామన్నారు.



## అక్క మృతదేహంతో మూడు రోజులు

మేడ్చల్, ప్రభాతసూర్యుడు : జీడిమెట్ల పియస్ పరిధి చింతల్ లో ఓ ఇంట్లో ఖమ్మం కు సత్తుపల్లి, వెంకటరామపురం గ్రామానికి చెందిన ఓ కుటుంబం అమానవీయంగా ప్రవర్తించింది. ఇంట్లో చనిపోయిన మహిళ(40) శవంతోనే 3రోజులుగా అదే ఇంట్లో సాధారణ జీవనం సాగించారు. మృతురాలు రాధ (45) 20 సంవత్సరాల క్రితం భర్తతో విడాకులు తీసుకుంది.. ఆమె తమ్ముడు, చెల్లెలు ఇద్దరికి పెళ్లి కాలేదు.గత మూడురోజులు క్రితం రాధ అనారోగ్యంతో మృతిచెందింది.మతి స్థిమితం లేని అన్న చెల్లెలు అక్క మృతదేహానికి అంత్యక్రియలు చేయకుండ ఇంట్లోనే ఉన్నారు. దీంతో ఇంట్లో నుండి తీవ్ర దుర్వాసన రావడంతో పక్కింటివారు పోలీసులకు సమాచారం ఇవ్వడంతోఈ సంఘటన వెలుగులోకి వచ్చింది..కుటుంబీకుల మతిస్థిమితం సరిగ్గా లేకనే విషయం బయటకు రాలేదని అనుమానించిన పోలీసులు మృతదేహాన్ని తరలించి కేసు నమోదుచేసుకొని దర్యాప్తుచేస్తున్నారు.



సాత్విక్ సాయిరాజ్ రంకిరెడ్డి, చిరాగ్ శెట్టి జోడీ బ్యాడ్మింటన్ లో ఈ ఏడాది అత్యుత్తమ ప్రదర్శన చేశారు. ఈ బ్యాడ్మింటన్ జోడీ ఈ ఏడాది మూడు బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ టైటిల్స్ సాధించింది. స్విస్ ఓపెన్, ఇండోనేషియా ఓపెన్, కొరియా ఓపెన్ టైటిల్స్ సాధించారు. హంగ్జౌలో జరిగిన ఆసియా గేమ్స్ లో భారత్ కు తొలి స్వర్ణాన్ని అందించి చరిత్ర సృష్టించారు. ఈ ప్రదర్శనతో వీరికి అత్యుత్తమ క్రీడా పురస్కారం ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డును కేంద్రం ప్రకటించింది.

# ఆటకు అందలం!

మొదటిపేజీ తరువాయి..
ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విజేతలకు అందజేయనున్నారు.

**మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డు 2023 గ్రహీతలు**

1. చిరాగ్ చంద్రశేఖర్ శెట్టి (బ్యాడ్మింటన్)
2. రంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్ (బ్యాడ్మింటన్)

**అర్జున అవార్డులు 2023 విజేతలు వీరే..**

1. ఓజస్ ప్రవీణ్ డియోటలే (ఆర్చర్)
2. అదితి గోపీచంద్ స్వామి (ఆర్చర్)
3. ఎం.శ్రీశంకర్ (అథ్లెటిక్స్)
4. పారుల్ చౌదరి (అథ్లెటిక్స్)
5. మొహమ్మద్ హుసాముద్దీన్ (బాక్సింగ్)
6. ఆర్.వైశాలి (చెస్)
7. మహ్మద్ షమీ (క్రికెట్)
8. అనూష్ అగర్వాలా (ఈక్వెస్ట్రియన్)
9. దివ్యకృతి సింగ్ (ఈక్వెస్ట్రియన్ డ్రెస్సేజ్)
10. దీక్షా దాగర్ (గోల్ఫ్)
11. క్రిషన్ బహదూర్ పాఠక్ (హాకీ)
12. సుశీల చాను (హాకీ)
13. పవన్ కుమార్ (కబడ్డీ)
14. రీతు నేగి (కబడ్డీ)
15. నస్రీన్ (ఖోఖో)
16. పింకి (లాన్ బౌల్స్)
17. ఐశ్వరీ ప్రతాప్ సింగ్ తోమర్ (షూటింగ్)
18. ఈషా సింగ్ (షూటింగ్)
19. హరీందర్ పాల్ సింగ్ సంధు (స్క్వాష్)
20. అహికా ముఖర్జీ (టేబుల్ టెన్నిస్)
21. సునీల్ కుమార్ (రెజ్లింగ్)
22. ఆంటిమ్ (రెజ్లింగ్)
23. నౌరెమ్ రోశిబినా దేవి (వుషు)
24. శీతల్ దేవి (పారా ఆర్చరీ)
25. ఇల్లూరి అజయ్ కుమార్ రెడ్డి (అంధుల క్రికెట్)
26. ప్రాచీ యాదవ్ (పారా కానోయింగ్)

**అత్యుత్తమ కోచ్‌లకు ద్రోణాచార్య అవార్డు 2023..**

1. లలిత్ కుమార్ (రెజ్లింగ్)
2. ఖీ. ః. రమేష్ (చెస్)
3. మహావీర్ ప్రసాద్ సైనీ (పారా అథ్లెటిక్స్)
4. శివేంద్ర సింగ్ (హాకీ)
5. గణేష్ ప్రభాకర్ దేవ్రుఖ్కర్ (మల్లఖాంబ్)

# మారిన పెద్ద డాక్టర్

మొదటిపేజీ తరువాయి..
సమర్థవంతంగా పని చేశారు అంటూ శ్రీనివాసరావుతో కన్నీటి పర్యంతమయ్యారు. కాగా.. ఆయన గుర్తుగా డాక్టర్ శ్రీనివాసరావుతో ఫొటోలు దిగేందుకు ఉద్యోగులు, డాక్టర్లు ఎగబడ్డారు. ఇదిలా ఉంటే.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీగా ఐపీఎస్, ఐఏఎస్ లకు పదోన్నతులు, బదిలీలు, స్థానచలనం చేస్తు న్నారు. ఈ క్రమంలో.. శ్రీనివాసరావు స్థానంలో డాక్టర్ రవీంద్ర నాయక్ ను హెల్త్ డైరెక్టర్ గా నియమించింది. కాగా.. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌గా డాక్టర్ రమేశ్ రెడ్డి స్థానంలో త్రివేణిని నియమించింది. తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ గడల శ్రీనివాస రావు సుదీర్ఘ కాలంగా అదే పోస్టులో ఉన్నారు. కరోనా సమయంలోనూ ఆయనే కీలకంగా విధులు నిర్వర్తించారు. అయితే ఆయనకు రాజకీయ నేతగా మారాలన్న కోరిక ఎక్కువ. ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఆయన వీర విధేయత ప్రకటించేవారు. ఓ సారి కాళ్లకు నమస్కారం చేశారు. ఆయన కొత్తగూడెం నియోజకవర్గాన్ని ఎంచుకుని తరచూ అక్కడ పర్యటించేవారు. కొత్తగూడెం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయటం కోసం గడల శ్రీనివాసరావు చివరి వరకూ ప్రయత్నించారు. కొత్తగూడెంలో పలు సంక్షేమ కార్యక్రమాలను చేపట్టారు. ఓ స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేపట్టారు. కొత్తగూడెంలో కార్యక్రమాలు పెట్టినప్పుడల్లా ఏదో ఒక వివాదానికి కేంద్ర బిందువుగా మారుతూ ఉండేవారు. గతంలో ఓ ఐఎఎస్ అధికారి కేసీఆర్ కి వీరవిధేయుడిగా మారి, ఆయన కాళ్లకు నమస్కరించారు. తర్వాత ఆయన తన పదవికి రాజీనామా చేసి రాజకీయాల్లోకి వచ్చి ఎమ్మెల్సీ అయిపోయారు. ఇదే తరహాలో శ్రీనివాసరావు కూడా ప్రయత్నించారు. కేసీఆర్ తనకు టికెట్ ఇస్తారని చివరి వరకు ఆశలు పెట్టుకున్నారు. ఈ క్రమంలో పెద్ద ఎత్తున నియోజకవర్గంలో పర్యటనలు చేస్తూ ప్రజలకు చేరువ అయ్యే ప్రయత్నాలు చేశారు. కానీ గులాబీ అధినేత టికెట్ నిరాకరించడంతో సైలెంట్ అయ్యారు. ఈ క్రమంలో అతడి వైఖరిపై ప్రతిపక్షాల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తం కాగా తాజాగా రేవంత్ రెడ్డి సర్కార్ అతడికి స్థాన చలనం కల్పించింది. ఆయన పదవికి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరుతారో లేకపోతే ప్రభుతం ఇచ్చిన పోస్టింగ్ లో ఉంటారో చూడాల్సి ఉంది.



- పోచంపల్లిని సందర్శించిన రాష్ట్రపతి
- చేనేత వస్త్రాల తయారీ పరిశీలన
- చీరల నేసే విధానంపై సంతోషం
- చేనేత రంగాన్ని పోత్సహించాలని పిలుపు
- తనవంతు సహకారం అందిస్తానని హామీ

# మగ్గం చూసి ముగ్ధురాలైన ముర్ము!

**యాదాద్రి, ప్రభాతసూర్యుడు :**
గ్రామీణ చేతి వృత్తులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. చేనేత రంగాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. చేనేత అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆమె చెప్పారు. శీతాకాల విడిది కోసం హైదరాబాద్ వచ్చిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.. మూడు ప్రత్యేక హెలికాప్టర్‌లలో యాదాద్రి జిల్లా పోచంపల్లిని సందర్శించారు. కేంద్ర చేనేత జౌళి శాఖ ఏర్పాటు చేసిన చేనేత ఔన్నత్యం ప్రతిబింబించే థీమ్ పెవిలియన్‌ను ఆమె సందర్శించారు. ఈ పెవిలియన్‌లో చేనేత మగ్గాలను ఆమె పరిశీలించారు. టై అండ్ డై ఇక్కత్ పట్టు చీరల తయారీనీ పరిశీలించి.. తయారీ విధానాన్ని చేనేత కార్మికులను రాష్ట్రపతి అడిగి తెలుసుకున్నారు. చేనేత వస్త్రాలకు సంబంధించిన ప్రత్యేక స్టాల్స్‌ను ఆమె పరిశీలించారు. స్టాల్స్ వద్ద చేనేత కార్మికులతో మాట్లాడి ఆర్థిక స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సీతక్క, తుమ్మల నాగేశ్వర రావు, ఎమ్మెల్యేలు బీర్ల ఐలయ్య, కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. పోచంపల్లి చేనేత కళాకారులతో మాట్లాడం చాలా సంతోషంగా ఉందని రాష్ట్రపతి అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా పోచంపల్లి వస్త్రాలకు మంచి గుర్తింపు



వచ్చిందని, ఈ ప్రాంతానికి వచ్చి చీరలు నేసే విధానాన్ని చూడడటం సంతోషంగా ఉందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చెప్పారు.

# తమ్ముడి ప్రాణం తీసిన భూమి

**సోదరుడిని హత్య చేసిన అన్న**

**మెదక్, ప్రభాత సూర్యుడు :** మెదక్ జిల్లా చిన్నశంకరంపేట మండలం శాలిపేట గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. గ్రామ ఉపసర్పంచ్ ఆంజనేయులును తన సొంత అన్న సత్యనారాయణ రాడుతో కొట్టి పొలం వద్ద దారుణంగా హత్య చేశాడు. ఉదయం పొలం వద్దకు వెళ్లిన ఉప సర్పంచ్ ఆంజనేయులుపై తన సొంత అన్న దాడి చేయడంతో ఆంజనేయులు అక్కడికక్కడే మృతిచెందాడు. భూమి విషయంలో అన్నదమ్ముల మధ్య గత రెండు సంవత్సరాలుగా గొడవలు జరుగుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న రామాయంపేట సిఐ. లక్ష్మి బాబు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

# పోలీసు ఇంటికే కన్నం

**12 లక్షల నగలు చోరీ**

**ఖమ్మం, ప్రభాతసూర్యుడు :** సత్తుపల్లి మండలం బేతపల్లి గ్రామంలో బెటాలియన్ లో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణరావు ఇంట్లో చోరీ జరిగింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో బీరువా పగలగొట్టి సుమారు 12 లక్షల రూపాయలవిలువ గల 210 గ్రాముల బంగారం, 25వేల రూపాయల నగదును గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లారు.





# నాంపల్లి కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

**సర్పంచ్ డబ్బికార్ మమత అజయ్ బాస్**

**మంచాల - ప్రభాత సూర్యుడు :** మంచాల మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో కేర్ హాస్పిటల్ నాంపల్లి (హైదరాబాద్) ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ డబ్బి కార్ మమత అజయ్ బాస్ బుధవారం ప్రారంభించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో గుండె, ఎముకలకు, సంబంధించిన 100 మందికి డాక్టర్లు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సయ్యద్ హుస్సేన్ కామ్రాన్, హెచ్‌సిఓఓ డాక్టర్ ప్రవీణ్ కుమార్, డాక్టర్ మధుకృష్ణ, డాక్టర్ శ్యామ్, పంచాయతీ సెక్రెటరీ విక్టోరియా, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పువ్వాడతో కార్యకర్తల సమావేశం

**ఖమ్మం, ప్రభాతసూర్యుడు :**
కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఇవ్వకుండా చేతులు ఎత్తేసేందుకు అసెంబ్లీలో శ్వేత పత్రాలు విడుదల నాటకం అడుతున్నారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. ఖమ్మంలోని ఆయన నివాసంలో ఖమ్మం నియోజకవర్గ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాల్సిందేనని అన్నారు. ఎన్నికల ప్రచారంలో 66 హామీలు, అనేక డిక్లరేషన్ ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. జాతీయ పార్టీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటుందా లేదా అనేది వేచి చూడాలాన్నారు. వాటి అమలు కోసం పోరాడతామన్నారు. ఓటమికి ఎవ్వరూ దిగులు పాడాల్సిన అవసరం లేదన్నారు. ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు సహజం అన్నారు. 24 ఏళ్ల బీఆర్ఎస్ పార్టీకీ ఇటువంటి ఒడిదుడుకులు చూసిందన్నారు. కెసిఆర్, కేటీఆర్ నాయకత్వంలో ప్రజల పక్షాన పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో తిరిగుతానన్నారు. పార్టీని తిరిగి జిల్లాలో బలోపేతం చేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీ బలం చూపించాలన్నారు.

# ఆటోలను కూడా ప్రభుత్వంలో విలీనం చేయాలి

**కరీంనగర్, ప్రభాతసూర్యుడు :** కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణంలోని ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆటోలతో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. తమకు టిఆర్ ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కూడా ఇన్సూరెన్స్ ధరలు పెంచి అన్యాయం చేశారంటే ఇప్పుడు కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానైన తమకు న్యాయం జరుగుతదని భావిస్తే మహా లక్ష్మి పథకంతో తాము వీధిన పడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు. తాము మహిళల కోసం ప్రవేశ పెట్టిన మహాలక్ష్మి పథకం కు వ్యతిరేకం కాదని కానీ వీధిన పడ్డ తమకు జీవనోపాధి కల్పించాలని తమ ఆటోలను కూడా ప్రభుత్వంలో. విలీనం చేస్కొని తమకు ఉద్యోగం కల్పించాలని లేకపోతే ప్రతి నెల పదిహేను వేలు పెన్షన్ ఇవ్వాలని కోరుతూ స్థానిక ఆర్డీఓ కు వినతి పత్రం అందజేశారు.

# ఇథనాల్ పరిశ్రమ మాకొద్దు

**నిర్మల్, ప్రభాత సూర్యుడు :**
కొత్తగా ఏర్పాటు చేసే ఇథనాల్ పరిశ్రమ వల్ల పచ్చని తమ పంట పొలాలు నాశనమై తమ బతుకులు రోడ్డున పడతాయని నిర్మల్ జిల్లా దిలావర్పూర్ మండల రైతు ఆందోళన చేపట్టారు. ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటును ఆపి తమను ఆదుకోవాలని ప్రభుత్వానికి మొర పెట్టుకుంటున్నారు. నిర్మల్ జిల్లా దిలావర్పూర్ మండలం దిలావర్పూర్ గుండంపల్లి గ్రామాల మధ్య నూతనంగా ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వడంతో కొందరు ప్రైవేటు వ్యక్తులు పరిశ్రమ నిర్మాణ పనులను ప్రారంభించారు. అయితే ఈ పరిశ్రమ ఏర్పాటుతో పరిశ్రమ ద్వారా వచ్చే వ్యర్థాలతో, మూడు పంటలు పండించే తమ పచ్చని పంట పొలాలు నాశనం అవుతాయని గత కొంతకాలంగా ఈ ప్రాంత రైతులు ఆందోళనలు చేపట్టారు. తాజాగా బుధవారం స్వచ్ఛందంగా బంద్ ను పాటించి తమ నిరసనను ప్రభుత్వానికి తెలియజేశారు. మూడు గ్రామాల నుండి సుమారు 3000 మంది రైతులు ఈ నిరసనలు పాల్గొని మండలంలో బంద్ ను పాటించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సదరు పరిశ్రమ ఏర్పాటును నిలిపి తమ పంట పొలాలను మరియు పర్యావరణాన్ని కాపాడాలని మండలంలోని రైతులు కోరుతున్నారు

RNI: TELTEL12215
ప్రభాత సూర్యుడు
గురువారం,
21 డిసెంబర్ 2023

# ఐపీఎస్ బదిలీల్లో సీఎం రేవంత్ మార్క్



**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :**
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత చోటుచేసుకున్న ఐపీఎస్ బదిలీల్లో సీఎం రేవంత్ రెడ్డి మార్క్ కనిపిస్తోంది. గత ప్రభుత్వంలో లూప్ లైన్ లో ఉన్న అధికారులందరికీ కీలక పదవులు అప్పచెప్పారు..ఇందుకు ఉదాహరణ తాజా బదిలీలే.. ఇప్పటివరకు వచ్చిన ఐపీఎస్ బదిలీల లిస్టు చూస్తే కాంగ్రెస్ మార్క్ స్పష్టంగా అర్థమవుతుంది. మొదటి దఫా బదిలీలలో హైదరాబాద్ సైబరాబాద్ రాచకొండకమిషనరేట్లకు కమిషనర్లను బదిలీ చేశారు.. హైదరాబాద్ సీపీగా కొత్తకోట శ్రీనివాసరెడ్డి, సైబరాబాద్ సీపీగా అవినాష్ మహంతి, రాచకొండ సీపీగా సుధీర్ బాబులను నియమించారు. అయితే ఈ ముగ్గురుఅధికారులు కూడా గత ప్రభుత్వ హయాంలో ప్రాధాన్యత లేని పోస్టింగులు నిర్వహించినవారే.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన కొద్ది రోజులకే ఈ ముగ్గురు అధికారులను మూడు కమిషనరేట్లకు కమిషనర్లుగానియమించారు. ఇక గత ప్రభుత్వంలో అత్యంత కీలక పదవుల్లో వ్యవహరించిన అధికారులు అందరికీ రెండోదఫా ఐపీఎస్ బదిలీలలో గట్టి షాక్ తగిలింది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించినపలువురు అధికారులు ఇప్పటికే తమ పదవులకు రాజీనామా చేసి ఇంటి ముఖం పట్టారు. ఇక గత ప్రభుత్వానికి అనుకూలంగా కొన్ని పరిస్థితులలో పని చేసిన అధికారులను కాంగ్రెస్ ప్రభుత్వం బదిలీలుచేసింది. సీఐడీ చీఫ్ గా ఉన్న మహేష్ భగవత్ కు రైల్వే డీజీ పదవి కట్టబెట్టింది.ఇక దాదాపు కొన్ని సంవత్సరాలపాటు ఉమెన్ సేఫ్టీ వింగ్ పరిమితమైన డీఐజీ సుమతినీ కాంగ్రెస్ ప్రభుత్వం కీలక బాధ్యత అప్పజెప్పింది. ఎస్ఐబీ చీఫ్ గా సుమతీని బదిలీ చేశారు.. గతంలో ఇదే పదవిలోఉన్న ఐజీ ప్రభాకర్ రావు తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. గత ప్రభుత్వ హయాంలో ప్రతిపక్షాల ఫోన్లు టాప్ చేశారని పదే పదే రేవంత్ ఆరోపణలు చేశారు.. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రికాగానే ఎఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావ్ రాజీనామా చేశారు..
తెలంగాణ కొత్త సర్కార్ ఏర్పడిన తర్వాత మొదటిసారి 20 మంది ఐపీఎస్ బదిలీలు చోటుచేసుకున్నాయి. రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత ఈస్థాయిలో పోలీసు బదిలీలు జరగడం ఇదే మొదటి సారి.. మొత్తం 20 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు? వీరిలో డీజీ క్యాడర్ ను మొదలుకుని ఎస్పీ స్థాయి అధికారులవరకు బదిలీలు జరిగాయి. తెలంగాణ రాష్ట్ర డీజీపీగా ప్రస్తుత ఇంచార్జ్ డిజిపి రవి గుప్తాను నియమించింది.. మాజీ డీజీపీ అంజనీ కుమార్ ను రోడ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్ గా నియమించింది. దీంతోపాటుప్రింటింగ్ స్టేషనరీ కమిషనర్ గాను అంజని కుమార్ని బదిలీ చేశారు. సీనియర్ ఐపీఎస్ రాజీవ్ రతన్ ను విజిలెన్స్ డిజీగా నియమించారు. హైదరాబాద్ మాజీ కమిషనర్ సీవీ ఆనంద్ ను ఏసీబీ డిజీగానియమించారు. రాష్ట్ర డీజీపీ విషయంలో రవి గుప్తా పాటు సీవీ ఆనంద్ పేరు ప్రధానంగా వినిపించింది. తెలంగాణ ప్రాంతానికి చెందిన వ్యక్తిగా ఆనంద్ పేరు డీజీపీగా వస్తుందని అందరూ భావించారు కానీ సీఎంరేవంత్ మాత్రం రవిగుప్తనే కంటిన్యూ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.. అంజనీ కుమార్ కి అనుకున్నట్టుగానే ఆయనను అప్రాధాన్యత ఉన్న పోస్టుకే బదిలీ చేశారు.ఇక గత ప్రభుత్వంలో అత్యంత కీలకమైన సైబరాబాద్ పోలీస్ కమిషనర్ గా పనిచేసిన స్టీఫెన్ రవీంద్రని హోంగార్డ్స్ ఐజీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. మరో వైపు పోలీస్ అకాడమీ డైరెక్టర్ గాఅడిషనల్ డీజీ అభిలాష బిస్త్ ను నియమించారు.. జైళ్ల శాఖ డీజీ గా అడిషనల్ డీజి సౌమ్యా మిశ్రా ను నియమించారు.. సిఐడి అడిషనల్ డీజీపీ తో పాటు సైబర్ సెక్యూరిటీ డైరెక్టర్గా. శికా గోయల్ నునియమించారు . అడిషనల్ డీజీ మహేష్ భగవత్ ను రైల్వే ఆదనపు డీజి గా నియమించారు.. రాచకొండ ఎడిషనల్ సిపిగా తరుణ్ జోషి, ఎక్సైజ్ శాఖ అడిషనల్ డైరెక్టర్గా కమలహాసన్ రెడ్డి ని నియమించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక చోటు చేసుకున్న బదిలీలలో స్ట్రైట్ ఫార్వర్డ్ ఆఫీసర్లకే కీలక బాధ్యతలు కట్టబెట్టారు. గత ప్రభుత్వ హయాంలో కీలక బాధ్యతలు మొత్తం తమకు అనుకూలంగా ఉన్నఅధికారులనే నియమించుకున్నారని ఆరోపణలు ఉన్నాయి. హైదరాబాద్ కమిషనరేట్ లోని అన్ని జోన్ లకు డీసీపీ లుగా డైరెక్ట్ ఐపీఎస్లను నియమించారు.
హైదరాబాదులోని విఐపీ జోన్ అయిన వెస్ట్ జోన్కు ఐపీఎస్ విజయ్ కుమార్ ను నియమించారు. గతంలో సైబరాబాద్ ట్రాఫిక్ ఇంఛార్జి గా విజయ్ కుమార్ పనిచేశారు. దాదాపు రెండు సంవత్సరాల పాటు విజయకుమార్ను గత ప్రభుత్వం లూప్ లైన్ లోఉంచింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే విజయ్ కుమార్ ను హైదరాబాద్ వెస్ట్ జోన్ డీసీపీగా బదిలీ చేసింది. ఇప్పటివరకు బదిలీ అయిన 40 మందికి పైగా ఐపీఎస్ లలో కాంగ్రెస్ ప్రభుత్వంసిన్సియారిటీకే ఎక్కువ మొగ్గు చూపింది. ఇక జిల్లా ఎస్పీలు , కమిషనర్లకు సంబంధించిన బదిలీలు సైతం రెండు మూడు రోజుల్లో ఉండే సూచనలు కనిపిస్తున్నాయి



## ఆపదలో ఉన్న రోగులను అండగా ఉంటాం: మంత్రి కొండ సురేఖ

**హన్మకొండ, ప్రభాత సూర్యుడు :**
హన్మకొండ జిల్లాలోని రెడ్డి కాలనీకి చెందిన మహమ్మద్ నసిమ్ హైమద్ దంపతులకు ఇద్దరు అబ్బాయిలు. చిన్న అబ్బాయి ఎండీ ఆదిల్ హైమాద్ కు కొంత కాలంగా బొన్ క్యాన్సర్ తో బాధ పడుతున్నారు.. లక్షలలో వైద్యం చేయించలేక పేదరికంతో బాధపడుతున్న ఆ కుటుంబం మంత్రి కొండ సురేఖ కు కలిసి వారి భాదను విన్నవించారు.. చలించిపోయిన మంత్రి కొండ సురేఖ వెంటనే సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వచ్చి సమస్య తీవ్రతను తెలియజేశారు.. వెనువెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సంబంధిత అధికారులకు చెప్పి వారికి అయ్యే ఖర్చు ప్రభుత్వం భరిస్తుంది అని హామీ ఇచ్చారు.. పేద ప్రజల వైద్యానికి మన ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఆపదలో ఉన్న రోగులను ఆదుకునేందుకు అన్ని విధాల అండగా ఉంటామని మంత్రి అన్నారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా మన ప్రభుత్వం పని చేస్తుందని ఆర్థిక స్థోమత కారణంగా ఎవరు దిగులుపడవద్దు వారికి మన ప్రజా ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి అండగా వున్నారు అని మంత్రి సురేఖ అన్నారు.

## డ్రగ్స్ పై నిఘా కళ్లు

**హైదరాబాద్, ప్రభాతసూర్యుడు :**
డిసెంబరు 31 ఎప్పుడు వస్తుందా ? అని ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురుచూస్తోంది. కొత్త సంవత్సరానికి స్వాగతం పలికి, పాత సంవత్సరానికి బై బై చెప్పేందుకు ప్రజలంతా వెయిట్ చేస్తున్నారు. నూతన సంవత్సర వేడుకలంటే మాములుగా ఉండదు. విశ్వమంతా పార్టీ చేసుకుంటుంది. పబ్బులు, క్లబ్బులు, రెస్టారెంట్లు ఇలా ఒకటేమిటి.. అన్ని జనంతో కిక్కిరిసిపోతాయి. న్యూ ఇయర్ పార్టీల కోసం పబ్బులు, క్లబ్బులు ప్రత్యేక ఆఫర్లతో ఆకర్షిస్తాయి. అన్ లిమిటెడ్ వైన్, ఫుడ్ అంటూ యువతను ఆకట్టుకుంటాయి. ఇప్పటికే కొన్ని పబ్బులు, క్లబ్బులు కొత్త సంవత్సరం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాయి. గ్రూపులుగా వస్తే ఒక రకమైన చార్జీలు, ఇద్దరు ముగ్గురు కలిసి వస్తే ఇంకో రకమైన చార్జీలు వసూలు చేస్తున్నాయి. కొన్ని కళాశాలలకు చెందిన విద్యార్థులు..న్యూ ఇయర్ ను అంగరంగ వైభవంగా నిర్వహించుకునేలా ప్లాన్ చేసుకుంటున్నారు. పబ్బులు, క్లబ్బులను బుక్ చేసుకుంటున్నారు. కొత్త సంవత్సరాన్ని క్యాష్ చేసుకునేందుకు డ్రగ్ పెడ్లర్లు, డ్రగ్స్ ముఠాలు పని చేస్తున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి భారీగా డ్రగ్స్ ను తెప్పించుకొని నిల్వ చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. న్యూ ఇయర్ వేడుకల్లో మందుతో పాటు చాలా మంది మత్తు పదార్థాలను తీసుకుంటున్నారు. దీన్ని ఆసరాగా తీసుకునేందుకు డ్రగ్స్ మాఫియాలు పావులు కదుపుతున్నాయి. కొత్త సంవత్సరాన్ని మరపురాని విధంగా ఆస్వాదించేందుకు యువత ఎదురు చూస్తున్న యువతకు...ఆఫర్లు ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కొన్ని పబ్బులు, క్లబ్బులు డ్రగ్స్ కోసం కొన్ని సీక్రెట్ కోడ్స్ ను రెగ్యులర్ కస్టమర్లు పంపినట్లు సమాచారం. మరోవైపు తెలంగాణ పోలీసులు...కొత్త సంవత్సర వేడుకల నేపథ్యంలో అలర్ట్ అయ్యారు. డ్రగ్స్ ముఠాలు హైదరాబాద్ వదిలిపోవాలని, లేదంటే కఠిన చర్యలు తప్పవని హైదరాబాద్ కొత్త పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. డ్రగ్స్ ముఠాలపై ఉక్కుపాదం మోపుతామన్న ఆయన, పార్టీల పేరుతో డ్రగ్స్ వాడొద్దని వార్నింగ్ ఇచ్చారు. కొన్ని పబ్‌లలో డ్రగ్స్ వాడుతున్నారని, అది వెంటనే ఆపేయకపోతే కఠిన చర్యలు ఉంటాయన్నారు. హైదరాబాద్ సిటీని డ్రగ్స్ ఫ్రీ సిటీగా చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందన్నారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ సిటీ కావడం, తెలుగు సినీ ఇండస్ట్రీకి ఇదే హబ్ కావడం, జాతీయ, అంతర్జాతీయ రవాణా సౌకర్యాలు ఉండటంతో డ్రగ్స్ సరఫరా ఈజీగా జరుగుతోంది.




## 28లోపు రీఎంక్వైరీ పూర్తి చేయాలి

- డబుల్ బెడ్రూంలపై కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశం
- రీఎంక్వైరీ 8 బృందాల అధికారులు నియామకం
- లబ్దిదారులపై అభ్యంతరాలు రాతపూర్వకంగా అందించాలి
- ఇళ్ల పంపిణీపై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్

**జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతసూర్యుడు :**
డిసెంబర్ 28 లోపు రెండు పడుక గదుల కేటాయింపుపై రీ ఎంక్వైరీపై నివేదిక అందించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. బుధవారం రెండు పడుక గధుల ఇండ్ల కేటాయింపు పై జిల్లా కలెక్టర్ భవేష్మిశ్రా సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ.. భూపాలపల్లి పట్టణంలో రెండు పడక గదుల ఇండ్ల కేటాయింపు లో అవకతవకలు జరిగాయని వస్తున్నఆరోపణల నేపథ్యంలో అనర్హులు ఎవరైనా ఉంటే వెంటనే గుర్తించేందుకు రీ ఎంక్వైరీ చేయుటకు 8 బృందాలుగా జిల్లా అధికారుల నియామకం చేశామని అన్నారు. రెండు పడుక గధుల ఇండ్ల కేటాయింపుకోసం ఎవరు ఎవరికి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని,దళారులను నమ్మి మోసపోవద్దనీ, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన లబ్దిదారులను పారదర్శకంగా ఎంపిక చేసి ఇండ్లు అందించడంజరుగుతుందని కలెక్టర్ తెలిపారు. భూపాలపల్లి పట్టణంలో భాస్కర గడ్డ వద్ద నిర్మించిన 416 రెండు పడుక గధుల ఇండ్ల కేటాయింపు పై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే వెంటనే రాత పూర్వకంగాఅందించాలని కలెక్టర్ తెలిపారు. రెండు పడుక గధుల ఇండ్ల కేటాయింపు పై ఏర్పాటు చేసిన అధికారుల బృందం లబ్దిదారుల వివరాలను నిర్ణీత నమూనాలో మరోసారి పరిశీలించి డిసెంబర్ 28 లోపు నివేదికసమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. రెండు పడుక గధుల ఇండ్ల దరఖాస్తు సమయంలో ఎలాంటి ప్రలోభాలకు గురి కావద్దని, ఎదైనా తప్పుడు సమాచారం అందిస్తే చట్ట పరమైన ఐ .పి.సి. సెక్షన్ 177ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అండర్ టేకింగ్ తీసుకోవాలని కలెక్టర్ తెలియచేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు , అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, మున్సిపల్ కమిషనర్ అనిల్ సంభందిత అధికారులు, పంచాయితీ సెక్రటరీ లు, తదితరులు పాల్గొన్నారు.

## కరోనా కేసులపై కేంద్రం హెచ్చరిక

**న్యూఢిల్లీ, ప్రభాతసూర్యుడు :**
కరోనా వైరస్ కేసులపై అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ఆరోగ్యశాఖ హెచ్చరించింది. కేరళలో కొవిడ్ –19 జేఎన్ 1 కొత్త సబ్ వేరియంట్ కేసుల ఆకస్మిక పెరుగుదలపై కేంద్రం అప్రమత్తమైంది. పెరుగుతున్న కొవిడ్ కేసులపై సమీక్షించడానికి కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ సమావేశాన్ని నిర్వహించింది.కేరళలో 292 కొత్త కొవిడ్ –19 యాక్టివ్ కేసులు, మూడు మరణాలు నమోదయ్యాయని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల అధికారులతో ఢిల్లీలో కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవీయ సమావేశమయ్యారు. ఆయా రాష్ట్రాల్లో కొవిడ్ కేసుల పెరుగుదల, ఆసుపత్రుల్లో వైద్య సేవల సంసిద్ధతపై ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.దేశంలో కరోనా కేసులు పెరుగుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని,అయితే ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఆసుపత్రుల్లో అన్ని సదుపాయాలు ఉండేలా సూచనలు చేసినట్లుగా నీతి ఆయోగ్ సభ్యుడు డాక్టర్ వీకే పాల్ తెలిపారు.అన్ని ఆసుపత్రుల్లో ప్రతి 3 నెలలకోసారి మాక్డ్రిల్స్ నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించింది.ఈ సమావేశంలో కేంద్రమంత్రులు ఎస్పీ సింగ్ బాఘేల్, భారతి ప్రవీణ్ పవార్, ఆరోగ్య కార్యదర్శి సుధాన్ష్ పంత్, ఆరోగ్య పరిశోధన విభాగం కార్యదర్శి డాక్టర్ రాజీవ్ బహ్ల్, నీతి ఆయోగ్ సభ్యుడు డాక్టర్ వీకే పాల్ పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికులకు కొత్త హక్కులు సాధించింది టీబీజీకేఎస్సే

**టీబీజీకేఎస్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి**

**కమాన్‌పూర్, ప్రభాతసూర్యుడు :** సింగరేణి సంస్థ రామగుండం రీజియన్ 2 ఓసిపి 3 ఎస్ అండ్ డి సెక్షన్ ఆవరణలో ఆర్జి టు వైస్ ప్రెసిడెంట్ ఐలి శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన తెలంగాణ బొగ్గని కార్మిక సంఘం ఈ మీటింగ్ కిముఖ్యఅతిథిగా హాజరైన మిర్యాల రాజి రెడ్డి గారు మాట్లాడుతూ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నిత్యం కార్మిక సమస్యలే పరిష్కారమే ధ్యేయంగా పనిచేసి కోలిండియా కు భిన్నంగా 18 రకాలహక్కులను సాధించిందని సింగరేణి కార్మిక వర్గాన్ని ఎటువంటి ఆందోళన కార్యక్రమానికి ఎటువంటి ఆందోళన కార్యక్రమానికి పిలుపునివ్వకుండా 60 కి పైగా హక్కులు సాధించామని తెలంగాణ బొగ్గు గనికార్మిక సంఘం ఏర్పడింది కార్మికుల హక్కుల సాధన కోసమని ప్రభుత్వం ఏర్పడక ముందే కార్మికుల కోసం పోరాటం చేసి అనేక హక్కులు సాధించామని కొంతమంది స్వార్థ నాయకులు మాత్రమే సంఘాన్ని విడిచి అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఎన్నడూ కార్మిక వర్గం ప్రయోజనాలు పట్టని ఆ నాయకులను కార్మిక వర్గం పట్టించుకోదని అన్నారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘానికి ఉన్నదని ప్రభుత్వంఏర్పడక ముందే పోరాటం చేసి కార్మికులకు డ్రెస్ కోడ్ పేపర్, ఎక్స్ గ్రేషియా పెంపు, లాభాల వాటా పెంపు, పెండింగ్ ఉద్యోగాలు ఇలా చాలా సాధించామని టిఆర్ఎస్ ప్రభుత్వం గెలిచిన తర్వాత వారసత్వఉద్యోగాల ద్వారా 12000 పైచిలుకు ఉద్యోగాలు ఇప్పించడంతోపాటు ఎక్స్టర్నల్ రిక్రూట్మెంట్ ద్వారా 4800 ఉద్యోగాలు 600 మంది డిస్మిస్ కార్మికులకు ఉద్యోగ అవకాశం కల్పించడం, తల్లిదండ్రులకు కార్పొరేట్వైద్యం బేసిక్ పై ఉన్న వన్ పర్సెంట్ ఎలక్ట్రిక్ చార్జి రద్దు ఉచిత ఏసి పవర్ సౌకర్యం రెండు అదనపు పీహెచ్డీలు ఇలా ఎన్నో కొత్త హక్కులు సాధించుకున్నామని ప్రభుత్వం ఉన్నా లేకున్నా పోరాటం చేసిహక్కులు సాధించే శక్తి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘానికి ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్ అండ్ డి ఫిట్ సెక్రెటరీ అటుకుల రవీందర్ రెడ్డి గారితో పాటు అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ చంద్రమౌళిరెసిడెన్షియల్ కమిటీ




ముస్కుల్ అనిల్ రెడ్డి, సేఫ్టీ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్, రాజమౌళి, లింగారెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కొప్పుల శ్రీనాథ్, నరసింహులు, బొడ్డు రమేష్, ప్రవీణ్, రాజేశం, విజయ భాస్కర్, గిల్లుసదయ్య, సూర్య ప్రకాష్, బొద్దుల నరసయ్య, కూర తిరుపతి, బేతి చంద్రయ్య, తోకల సమ్మయ్య, మామిడి తిరుపతి, మార్క్ నరేష్ చౌడ శ్రీనివాస్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215